


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 23 నవంబర్ 2025 - పేజీలు 8


## భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ

# నష్ట పరిహారం

- కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని
- గుంటూరు ఛానల్ విస్తరణ, ఐసిడిఎస్ శాఖ పనితీరుపై సమీక్ష



> గుంటూరు ఛానల్ విస్తరణ అంశంలో నష్టపరిహారం కింద ఏడు గ్రామాలలో భూ సేకరణకు సంబంధించిన నష్టపరిహారాన్ని రైతులకు అందజేయడంపై అధికారులకు స్పష్టమైన సూచనలు అందజేశామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని పేర్కొన్నారు.

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ అలాగే ఐసిడిఎస్ శాఖ అభివృద్ధి అంశాలపై కలెక్టరేట్లోని సమావేశపు హాల్లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవితో కలిసి సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మిగిలిన నాలుగు గ్రామాలకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని తెలియజేశాము. ఈ నాలుగు గ్రామాలకు సంబంధించిన భూసేకరణ ఇబ్బందులు ఎక్కడైతే ఉన్నాయో ఎమ్మెల్యే దగ్గరుండి పరిష్కరిస్తామని అధికారులతో కో- ఆర్డినేట్ చేసుకుంటానని తెలిపారు. ఐసీడిఎస్ శాఖకు సంబంధించి జిల్లాలో ఎన్ని భవనాలు అద్దె భవనాలలో ఉన్నాయో అనే వివరాలు అడిగి తీసుకున్నారు. ఏయే సెంటర్లలో పౌష్టికా ఆహార సరఫరా మందకొడిగా సాగుతున్నది, పిల్లలు తక్కువగా ఉన్నారనే అంశాలపై చర్చ జరిగింది. అంగన్వాడి సెంటర్లలో 2 లో

## లాలుపురంలో వాల్వులకు మరమ్మతులు

- ఎన్.డీ.పీ సూర్య కథనంకు స్పందన

సూర్య ఎఫెక్ట్

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలం లాలుపురం గ్రామ పంచాయతీ అధికారులు తాగునీరు సరఫరా చేసే వాల్వులకు యుద్ధ ప్రాధిపదికన మరమత్తులు చేపట్టారు. గ్రామంలోని ఆకులవారు బజార్ మొదట్లో రెండు వాల్వ్ లీకు అవుతున్నాయి. దీనివల్ల గత కొంతకాలంగా నీరు వృధాగా పోతున్నాయి. ఈ విషయంపై 'నేటి దినపత్రిక సూర్య' లో "వృధాగా తాగునీరు... ఆపేవారులేరు" పేరుతో శనివారం కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఆయా కథనంపై జిల్లా పంచాయతీ అధికారి బీవీ సాయికుమార్ సైతం స్పందించారు. సమస్య వెంటనే పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. పాత వాల్వ్ స్థానంలో కొత్త వాల్వ్ ఏర్పాటు చేసి రిపేరు చేయడం జరిగినదని గ్రామ కార్యదర్శి సుభాని ఒక ప్రకటనలో తెలిపారు.

## పీపీపీపై ముఖ్యమంత్రి వాదన

# సహేతుకం కాదు

- వైద్యులది హాఫ్ నాలెడ్జ్ అంటూ అవమానించిన ఘనత సీఎం చంద్రబాబుది
- ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ

వివరాలు 2లో...

## పౌరుషాలకు వీర తిలకందిద్దిన కోడిపోరు..!

- రక్తికట్టిన చిట్టిమల్లు, సివంగి పోరాటం..
- నాలుగొవ రోజు ఉత్సవాల్లో ఎంపీ లావు, జూలకంటి, కొమ్మాలపాటి



**మాచర్ల / కారంపూడి మేజర్ న్యూస్:** పల్నాటి పౌరుషాలకు కోడిపోరు వీర తిలకందిద్దిన వేళా.. చిట్టిమల్లు, సివండి డేగ లు పోరు సలిపాయి. శనివారం వీరుల మహోత్సవం నాలుగొవ రోజును పురస్కరించుకుని కోడిపోరు ఘట్టంలో ముఖ్య అతిథిలుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఉత్సవాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి సారథ్యంలో కూటమి పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికి.. భారీ ద్విచక్రవాహనాలతో ర్యాలీ తీశారు. జయజయ ధ్వానాలు, డీజే మోతలు నడుమ పురవీధుల్లో సాగిన ర్యాలీ వీరుల దేవాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథులను ఆలయంలోకి తొడ్కొనిపోయి కొణతాలను చూపి.., అలనాటి యుద్ధ ఘట్టాలను వివరించారు. మిగతా 2 లో..

## ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో

# రోబో ఎక్స్పో

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో శనివారం స్పెహారోనిక్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రోబో ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తులో రోబో ద్వారా కలుగు ఉపయోగాలు, వాటి ద్వారా సమాజానికి కలిగే సాంకేతికపరమైన




మిగతా 2 లో..




# కురగల్లు సొసైటీ లో ఫిక్సిడ్ డిపాజిట్లు గోల్ మాల్....!

-నకిలీ డిపాజిట్ పత్రాలతో రైతులకు రూ.10కోట్లకు పైగా టోకరా
-సొసైటీ సెక్రటరీ రమేష్ నిర్వాకం
-మంగళగిరి రూరల్ పోలీసులను ఆశ్రయించిన పలువురు బాధిత రైతులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) లో పలువురు రైతులకు చెందిన ఫిక్సిడ్ డిపాజిట్లు గోల్ మాల్ అయ్యాయి. నకిలీ డిపాజిట్ పత్రాలతో సొసైటీ సెక్రటరీ రమేష్ సుమారు రూ.10కోట్లకు పైగా రైతులకు టోకరా పెట్టాడు. గత మూడు నెలల క్రితమే ఉన్నతాధికారులు సెక్రటరీ రమేష్ ను సస్పెండ్ చేశారు. ఈ విషయం బయటికి పొక్కకుండా జిల్లా ఉన్నతాధికారులు అధికారులు విచారణ చేపట్టారు. అయితే సొసైటీ పరిధిలోని కొందరు రైతులు తాజాగా తమ ఖాతాల్లోకి జమ చేసిన నగదు సైతం మాయమైనట్లు సమాచారం. తాజాగా సొసైటీకి నూతన సెక్రటరీ రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రైతులు శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. సెక్రటరీ రమేష్ నకిలీ ఫిక్సిడ్ డిపాజిట్ పత్రాలు ఇచ్చి మోసం చేశాడని వాపోయారు. రైతులంతా వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే నిందితుడిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం

మొదటి పేజీ తరువాయి

పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉంటుంది. అందుకు గల కారణాలు పలు రకాలుగా ఉన్నాయి. ఇందుకుగాను పరిష్కారం దిశగా ఎమ్మెల్యే మాధవి దగ్గర ఉండి 10 అంగన్వాడి సెంటర్లను ప్రైమరీగా తీసుకుంటే, పిల్లలకు అంగన్వాడీ టీచర్లకు సమన్వయం చేసుకుంటూ ఒక ప్రత్యేక విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ కేంద్రమంత్రి పెమ్మసాని ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ అలాగే స్త్రీ, శిశు సంక్షేమ నిధి తదితర పథకాలకు సంబంధించిన అమలు పనితీరు విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించాము. మంత్రి పెమ్మసాని చూపుతున్న దశ దిశకు అనుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నాము. మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ఫర్ వుమెన్ సౌకర్యాన్ని మరింత పటిష్టంగా అమలు చేసే విధంగా కృషి చేస్తాము. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, జిల్లా రెవెన్యూ



అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి ,ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారి ప్రసూన, ఆర్డీవో శ్రీనివాసరావు రెవెన్యూ, ఇరిగేషన్, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలల్లో వందేమాతరం గీతం పాడించేలా చర్యలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** "ప్రగతి భారతమ్ ట్రస్ట్" రాష్ట్ర మూడవ వార్షిక సమావేశం గుంటూరు నగరంలో మాస్టర్ మైండ్ (సరస్వతి మహల్) కాన్ఫరెన్స్ హాలులో ట్రస్టు సహాయ కార్యదర్శి కొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించినారు. ట్రస్ట్ చైర్మన్ తమనంపూడి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు గోదావరి జిల్లా , రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, పరాంకుశం శ్రీనివాసరావు, మీడియా సెల్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు పాల్గొన్నారు. బకింగ్ చంద్ర చటర్జీ ఉపాధ్యాయ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరములు పూర్తయిన సందర్భంలో ప్రముఖ పాఠశాలలు, ప్రైమ్ ఏరియాలో ఉన్న పాఠశాలల యందు పూర్తి వందేమాతరం గీతం పిల్లలకు పోటీలు నిర్వహించుటకు పాడించుటకు,యోగి వేమన సెలెక్ట్ పద్యాలు పిల్లలకు కంఠోపాఠంగా పోటీలు నిర్వహించుట. ధార్మికంగా శిథిలమైన ప్రముఖ దేవాలయం సందర్శించి ఆ ఊరి ప్రజలను సమైక్యపరచుట మొదలగు కార్యక్రమాలు మార్చిలోపు చేయవలెనని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# పీపీపీపై ముఖ్యమంత్రి వాదన సహేతుకం కాదు

మొదటి పేజీ తరువాయి




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్య రంగాల సమీక్షలో భాగంగా పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా 70 శాతం పేదలకు వైద్యం అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వ నియంత్రణలోనే వైద్య కళాశాలలు పనిచేస్తాయని, నాణ్యమైన వైద్య విద్య, ఆధునిక వైద్యం అందుతుందని పేర్కొనడం పట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఓ సమావేశంలో మాట్లాడుతూ వైద్యులను హాఫ్ నాలెడ్జ్ డాక్టర్లంటూ ఎద్దేవా చేశారని, నేడు పీపీపీ విధానంలో ప్రతిభ లేకపోయినా కేవలం 15% మార్కులు మాత్రమే సాధించి కోట్లాది రూపాయలు వెచ్చించి మరీ వైద్య విద్యను అభ్యసించే వారి నుండి ఏ విధమైన సామర్థ్యాన్ని ఆశించవచ్చునో తెలపాలన్నారు. ప్రభుత్వ నియంత్రణలో కొనసాగనున్న పీపీపీ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపడుతుందా లేదా, ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు అమలవుతాయో లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టి రాజకీయ, ఆర్థిక లబ్ధి పొందాలని ప్రయత్నించడం తగదన్నారు. ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది మంది మహిళలకు ప్రసూతి సేవలను అందిస్తూ, వేల సంఖ్యలో వైద్య విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్యను అందిస్తుంటే, అలాంటి ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్వీర్యం చేస్తూ పీపీపీ పేరుతో కార్పోరేట్ వైద్య సంస్థలకు కట్టబెడితే పేదలు అప్పులు పాలవుతారన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పీపీపీ విధానంలో ప్రభుత్వమే 50 ఎకరాల స్థలం కేటాయించి, అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెబుతుండగా కేవలం 50 శాతం సీట్లు మాత్రమే కన్వీనర్ కోటా కింద తీసుకోవడం ఎవరికి మేలు చేస్తుందో తెలపాలన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలు అత్యధికులు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# పౌరుషాలకు వీర తిలకందిద్దిన కోడిపోరు..!

మొదటి పేజీ తరువాయి

ఆ తరువాత ఆలయం వెలుపల భాగంలో ఏర్పాటు చేసిన కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నారు. బరిలో మాచర్ల రాజ్యం తరుపున పల్నాటి బ్రహ్మనాయుడు వేషధారణలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ,ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటిలు చిట్టిమల్లు కోడితో పోరుకు సిద్ధపడగా.. గురజాల రాజ్యం తరుపున నాగమ్మ వేషధారిణిగా ఆచారవంతునితో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్, డాక్టర్ ఉన్నం మల్లికార్జునరావు, యాగంటి మల్లికార్జునరావు లు సివంగి డేగతో పోరుకు దిగారు. వీర విద్యావస్తులు వీర గాథలు ఆలపిస్తుండగా.. సాంప్రదాయ కోడిపోరు ఆద్యంతం అలనాటి ప్రాచీన వైభవం స్ఫురింపజేసింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో రోబో ఎక్స్‌పో

మొదటి పేజీ తరువాయి

ప్రయోజనాలను వివరించారు. భవిష్యత్ లోఆనవాలు రోబోలపై ఆధారపడాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు రోబోలతో ఇంటరాక్షన్ నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందించారు. రోబో విద్యార్థులతో ముచ్చటించి వారు అడిగిన సందేహాలకు సమాధానం అందించడం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీఈవో ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ లాజర్ బాబు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ శివన్నారాయణ, కృష్ణారెడ్డి, శశిధర్, అరుణ్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పని చేసేవారికి పార్టీ అండగా ఉంటుంది

**– ఎమ్మెల్యే బూర్ల**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఏ పార్టీలో అయినా సరే కష్టపడి పని చేసే వారికి ఆ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గుంటూరు శివారు బుడంపాడు గ్రామానికి చెందిన చింత రేణుక రాజు నియమితులైనారు. ఈ సందర్భంగా గుంటూరు నగరం సాయిబాబా రోడ్డు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన నాయకులతో కలిసి రేణుక రాజు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేణుకా రాజు కూడా పార్టీ బలోపేతానికి ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేసారు. ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి రేణుకా రాజుకు పదవి రావడం కార్యకర్తలకు దక్కిన గౌరవం అని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని జనసేనపార్టీ శ్రేణులు విజయవంతం చేసి జిల్లాలో అగ్రస్థానంలో ఉండేలా కృషి చేయాలని నాగేశ్వరరావు కోరారు. డైరెక్టర్ పదవి రావడం నాకు చాలా ఆనందంగా ఉందని... నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, కూటమి పెద్దలకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను అని రేణుకా రాజు అన్నారు. నాపై మీరు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో 16వ డివిజన్ కార్పోరేటర్ దాసరి లక్ష్మి దుర్గ, వార్డు అధ్యక్షులు విష్ణుమొలకల ఆంజనేయులు, జనసేనపార్టీ నాయకులు కాటూరి శీను మాస్టారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ టి యు నూతన అధ్యక్షులుగా రామారావు





**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు మండల నూతన కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలలో జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్ఎం సుభాని ముఖ్య అతిధిగా హాజరైనారు. సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా పి వెంకట్రావు మండల లిఅధ్యక్షులుగా పి రామారావులి, మండల లిప్రధాన కార్యదర్శిగా ఎస్ కె నూరుల్లాలి మండల ఆర్థిక కార్యదర్శిగా వి వినయ్ సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లిజిల్లా కౌన్సిలర్లుగా జిఎం సుభాని, సిహెచ్ భానుమూర్తి, ఎస్ కె మహబూబ్ సుభాని(సుబ్బు), కె నాగేశ్వరరావు సిపిఎస్ కన్వీనర్ గా ఎస్ కె సుభాని (తొండపి)లి లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ టి యు జిల్లా. ఏరియా. మండల నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం అమ్మండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** అన్ని సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కె సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని బుర్రిపాలెం, పెదరావురు, తేలప్రోలు, సోమసుందరపాలెం గ్రామాల్లో ధాన్యం నూర్పిడిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు వాట్సాప్ ద్వారా కూడా షెడ్యూల్ చేసుకోవచ్చునన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్ నుంచి 7337359375 కు హాయ్ అని పంపి షెడ్యూల్ చేయాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేయడం జరుగు తుందన్నారు. ధ్యానం విక్రయించిన ధాన్యం కొనుగోలులో ఏ దశలోనైనా రైతు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధముగా ప్రభుత్వం చేస్తున్నందున రైతులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు కోరారు.


# మహా పడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని ఏబీఎమ్ కాంపౌండ్ లో లగడపాటి వెంకట్రావు కుమారుడు లగడపాటి అంజయ్య ఇంటి ఆవరణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మరియు భక్తులు జీవీ కి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. జీవీ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామివారి పడిపూజ కార్యక్రమం భక్తిభావానికి, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అని పేర్కొన్నారు.స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

## చెట్టుకింద కూర్చొని ప్రజల సమస్యలను తెలుసుకున్న తహసీల్దార్

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ మధు బాబు చెట్టుకింద కూర్చొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలతో కార్యాలయానికి వచ్చే అర్జీదారులు తన వరకు రాలేక బయపడి బయట ఎండలో నిలబడి పడిగాపులు కాస్తున్నారని గమనించి తానే చెట్టు కింద కూర్చొని అర్జీలను పరిశీలిస్తున్న మధుబాబు. ప్రజలు అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలు చెప్పుకోవాలనే ఉద్ధేశ్యంతోనే కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. సోమవారం జరిగే గ్రీవెన్స్ రోజే సమస్యలు చెప్పుకుంటే పరిష్కరించడతాయి అనేది కాకుండా ప్రతీరోజు ప్రజల సమస్యల కోసమే అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ప్రజలు గమనించాలని కోరిన తహసీల్దార్ మధుబాబు. సమస్య ఎటువంటిదైనా కార్యాలయం సిబ్బంది అలసత్వం చూపితే తనకు ఫిర్యాదు చేయవలసిందిగా తహసీల్దార్ మధుబాబు తెలిపారు.





## పలు ప్రాంతాల్లో పర్యటించిన కమీషనర్

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ జాగారపు రామ అప్పలనాయుడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలించారు. విఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల రోడ్డులో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. రోడ్లపై వ్యర్థాలు ఉండడం గమనించి వాటిని తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్దనున్న అన్నా క్యాంటీన్ సందర్శించారు. ఆహార పదార్థాల నాణ్యత తీరును అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ కు వచ్చే వారికి అసౌర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# పారిశుధ్య లోపంతో బాలాజీ నగర్ వాసులు అవస్థలు



**పాత గుంటూరు, మేజర్ న్యూస్:** పాత గుంటూరు బాలాజీ నగర్ పరిసర ప్రాంత వాసులు పరిశుధ్య లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన పారిశుధ్యం లేక పోవడంతో పరిసర ప్రాంతల న్నీ దుర్గంధ భరితంగా మారి దురవాసన వెదజల్లుతోంది.పారిశుధ్య కార్మికులు రోడ్లపై వేసిన చెత్త, చేదారాన్ని రోజుల తరబడి తీయక పోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. స్థానికంగా అక్కడ హైస్కూల్ ఉండడంతో విద్యార్థులు ఎక్కడ వైరల్ వ్యాధులకు గురి అవుతారేమోనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది స్పందించి బాలాజీ నగర్ పరిసర ప్రాంతాలలో పేర్కొని ఉన్న చెత్త, చేదారంతో పాటు మురుగు కాల్వ లో తీసిన సిల్ట్ ను కూడా వెంటనే తొలగించి ప్రజలు, విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర్ కమీషనర్ పులి శ్రీనివాసులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.






## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదు

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్లను నిరసిస్తూ కొల్లిపర పంచాయతీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించేందుకు శుక్రవారం నోటిఫై చేసింది. కార్పొరేట్ల పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం చేశారని తెలిపారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై లేబర్ కోడ్ లపై భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎం జయప్రద కో కన్వీనర్ మల్లోల రమేష్ పీఎస్ పాదం ఎం కుమారి పిఎస్ పాదం కే సీతమ్మ కే రమణ కే దేవరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 30న నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్


**వినుకొండ మేజర్ న్యూస్:** ఈ నెల 30 వ తేదీన నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ 3 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు నిర్వహిస్తున్నట్లు పట్టణం లోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కావూరి సాయికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. పేద, మధ్య తరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రవేశ పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచితంగా నిర్వహించటంతో పాటు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష జరిగిన గంటలో ఫలితాలు వెల్లడించటం. జరుగుతుందని, ఆయా తరగతుల వారీగా సుమారు రూ. 70,000 /– లు నగదు బహుమతులు "శ్రీ సాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ" ద్వారా అందజేయటం జరుగుతుందని వివరించారు. మోడల్ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులు సెల్: 9966655617 , 9490035486 లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకుంటే, పరీక్ష హాల్ టికెట్లు వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు.



## లెప్రసి వ్యాధి అనుమానితుల సర్వే వేగవంతం చేయాలి

**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని యడ్లపాడు ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో లెప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని స్టేట్ టీమ్ సభ్యులైన సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ జె.ఉషారాణి కోరారు. జూనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ఎన్.జయరామ కృష్ణ తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. తొలుత ప్రాధమిక అరోగ్య కేంద్రంలో లెప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే అమలును ప్రాధిమిక వైద్యాధికారి పి.భరద్వాజ మరియు డాక్టర్ ఎమ్ ప్రభాకరరావులను అడిగి తెల్సుకున్నారు. తదుపరి కారుచోల,యడ్లపాడు అరోగ్య ఉప కేంద్ర ఒకటిలో జరుగుతున్న ఇంటింటి సర్వే పురోగతిని పరిశీలించి అరోగ్య సిబ్బందికి తగు సూచనలు అందించారు.అట్లే గ్రామ ప్రజలకు సర్వే గురించిన అవశ్యకత గురించి వివరించారు. ప్రతి రోజు సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పరీక్షలుచేసి వ్యాధి నిర్ధారించాలని, ఆన్లైన్ ప్రక్రియను పూర్తిచేయాలని అదేశించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ విభాగము నుండి బి ప్రభాకరరెడ్డి, డిపిఎమ్ఐవో జెవి రమణారావు, అధికారులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంటపురం దేవస్థానంకు ప్రత్యేక గుర్తింపు



**తెనాలి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత తెనాలిలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వైకుంఠపురం దేవస్థానమునకు రాష్ట్రంలో అంతటి గుర్తింపు ఉందని రానున్న రోజుల్లో వైకుంఠపురం మరింత అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక వైకుంఠపురం దేవస్థానంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన పొంగలి షెడ్, కేశఖండనశాల, తులాభారం లను శనివారం ఆయన ప్రారంభించారు. సతీసమేతంగా విచ్చేసిన మంత్రి మనోహర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం మనోహర్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రలతో మంత్రి దంపతులను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ వైకుంఠపురం దేవస్థానానికి పూర్వ వైభవం తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. ఆలయంలో భక్తులకు విశిష్ట సేవలతోపాటు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. దేవాదాయ శాఖ అనుమతితో రానున్న రోజుల్లో అందరికీ ఉపయోగపడే విధంగా ప్రణాళిక బద్ధంగా దేవస్థానం అభివృద్ధి చేస్తామన్నారు. దాతలు ముందుకు వచ్చి వివిధ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావటం సంతోషకరమని అన్నారు. అనంతరం దాతలు కొత్త సుబ్రహ్మణ్యం తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వి అనుపమ, బండ్లమూడి భాస్కరరావు, చెట్టుపల్లి శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, సిబ్బంది, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం



**యడ్లపాడు,మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్సీ ఎస్టీ ల సమస్యలు పరిష్కరించాలని మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు కోరారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా యడ్లపాడు మండల పరిధి లోని వివిధ గ్రామాల ఎస్సీ ఎస్టీ సమస్యల పై మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు(ఎస్సీ మోర్చా) బందెల శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కి వినతి పత్రం సమర్పించారు. యడ్లపాడు గ్రామంలోని రైతు భరోసా సేవా కేంద్రం దగ్గర ఉన్న కాలనీలో మౌలిక సదుపాయాలు,సిసి రోడ్లు,సైడ్ కాలువలు,వీధి దీపాలు, లే అవుట్ లో ఉన్న నేలబావిని ఆర్డబ్ల్యుస్ వారి ద్వారా అభివృద్ధి చేయడం గురించి, కాలని లో ఉన్న చిన్న పిల్లలకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు అదనపు బిల్డింగులు, ఇంటర్మీడియట్ డిగ్రీ కోర్సులకు, అనుమతులు మరియు పాఠశాలకు కొండవీడు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు, 516,517, 518 నంబర్లు లోని అసైన్డ్ భూములను పాఠశాల అవసరాలకు, భవిష్యత్తు తరాలకు ఉపయోగించుకొనుటకు కేటాయించాలని,అంతేకాకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి కూడా కొంత భూమిని పాఠశాల అభివృద్ధి కొరకు మంజూరు చేయించి ఇవ్వాల్సిందిగా వినతి పత్రం ద్వారా కోరారు.

# మొర్జంపాడు బిసి బాలురు హాస్టల్ స్థల పరిశీలన

**మాచవరం, మేజర్ న్యూస్:** మోర్జంపాడు గ్రామములో నిర్వహించబడుతున్న బి సి బాలుర వసతి గృహం తల పరిశీలన జరిగిందని తాసిల్దార్ ఎన్ .నాగమల్లేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం ఒక ప్రైవేట్ గృహంలో అద్దెకు తీసుకుని నడుపబడుతున్నారని, ఈ కారణంగా విద్యార్థులు తగిన వసతి సౌకర్యాల లేమి, స్థలం కొరత, మరుగుదొడ్లు/నీటి సౌకర్యాల అభావం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ భవనాలలో వసతి గృహాలను కొనసాగించడం విద్యార్థుల చదువు, భద్రత, ఆరోగ్య పరంగా అనుకూలం కానందున, సరైన ప్రభుత్వ భవనం నిర్మాణం అవసరమైంది.గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మాచవరం మండల తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, కార్యాలయం గ్రామ రెవెన్యూ అధికారులు, మోర్జంపాడు గ్రామంలోని బీసీ కాలనీలో కమ్యునల్ సైట్‌గా నమోదై ఖాళీగా ఉన్న 0.35 సెంట్ల స్థలం పై స్థల పరిశీలన నిర్వహించబడింది. ఈ 0.35 సెంట్ల ప్రభుత్వ కమ్యునల్ సైట్‌ను బీసీ బాలుర వసతి గృహం నిర్మాణం కొరకు కేటాయించుటకు జిల్లా అధికారులకు పంపడం జరిగిందని తాసిల్దారు ఎన్



నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో బిసి బాలుర హాస్టల్ వార్డెన్ ఎం శైలజ, గ్రామ రెవిన్యూ అధికారి నాంచారయ్య, సర్వేర్లు,వివిధ గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పని ప్రదేశంలో ఉద్యోగినుల

# భద్రత కమిటీ ఉండాలి

**– జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి పి.పి.జి.ప్రసూన**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పని ప్రదేశంలో ఉద్యోగినుల భద్రత కమిటీ ఉండాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి పి.పి.జి.ప్రసూన అన్నారు. "పని ప్రదేశములో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధము, పరిష్కారము) చట్ట%శీ%, 2013" పై అవగాహన కార్యక్రమమును జిల్లా పరిశ్రమల శాఖలో శనివారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రసూన మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉంటే, అక్కడ తప్పకుండా చట్టం క్రింద అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలలో చట్ట ప్రకారము మహిళా ఉద్యోగినులకు భద్రతతో పాటు పని ప్రదేశములో మంచి వాతావరణము ఉండేలా చూడవలసిన భాద్యత ఆ సంస్థ బాధ్యత అన్నారు. తెనాలి తహశీల్దార్ డాక్టర్ శారద మాట్లాడుతూ పని ప్రదేశములలో సోదర భావముతో ఉంటూ, ఒక మంచి కుటుంబ వాతావరణము ఉండేలా చూడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అన్నారు. వన్ స్టాప్ సెంటర్, లాయర్ ఏ.విజయలక్ష్మి, మాట్లాడుతూ "పని ప్రదేశములో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధము మరియు పరిష్కారము) చట్ట%శీ%, 2013" పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపములో వివరించారు. ఈ కార్యక్రమమునకు గుంటూరు జిల్లాలోని ప్రైవేటు రంగ పరిశ్రమల, కర్మాగారాలు ప్రతినిధులు హాజరైనారు.

## నూతన అక్రిడిటేషన్‌లకై

# దరఖాస్తులు అందజేయండి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నూతనంగా 2026-27 సంవత్సరములకు సంబంధించి అక్రిడిటేషన్ ల కై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ వారి వారి దిన, వార, పక్ష, మాస పత్రికలు, శాటిలైట్, లోకల్ కేబుల్ చానల్స్ వారు ఆన్ లైన్ లో తమ సంస్థ పేరును నమోదు చేయించుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయా యాజమాన్యాలకు సంబంధించిన డాక్యుమెంట్లను గుంటూరు కార్యాలయములో అందించి నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రింట్ మీడియా వారు(దిన, వార, పక్ష, మాస పత్రికలు) ,ఆర్.ఎన్.ఐ/పి.ఆర్.జి.ఐ సర్టిఫికేట్, ఎ.బి.సి/ సర్కులేషన్ సర్టిఫికేట్, ఇ ఫైలింగ్/ సంవత్సరమునకు సంబంధించిన సర్కులే షన్ సర్టిఫికేట్, పి.ఆర్.జి.ఐ కి సమర్పించిన చార్టర్డ్ అక్కౌంట్ సర్టిఫికేట్ పబ్లిషర్ సర్కులేషన్ సర్టిఫికేట్ (ప్రింట్ చేసిన అమ్మిన కాపీల వివరాలు), పాన్ కార్డు, రెండు సంవత్సరముల ఆదాయ పన్ను వివరాలు అందజేయాల్సి ఉందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా వారు (శాటిలైట్ చానల్స్), .మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) లైసెన్స్ / పర్మిషన్ లెటర్ , ఎంప్యానల్ మెంట్ కాపి/ ఐ.అండ్ పిఆర్ జారీ చేసిన రేట్ కార్డు, ఆదాయ పన్ను వివరాలు (కేబుల్ చానల్స్ ), కేబుల్ టెలివిజన్ నెట్ వర్క్ రెగ్యులేషన్ ఆక్ట్ 1995 రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ / ఎపి ఫైబర్ నెట్ ఆథరైజేషన్ లెటర్ వారు వార్తలు ప్రసారాలు చేయు సమయం వివరాలతో పాటు పై తెలిపిన డాక్యుమెంట్ లను అప్ లోడ్ చేయవలేనన్న సంబంధిత పత్రాలను పెన్ డ్రైవ్ లో పొందు పరచి (సాఫ్ట్ కాపి), జిరాక్స్ కాపిలను (హార్డ్ కాపి) అందించి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని కోరారు.

# ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులను కాపాడుదాం

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిషత్ ఆఫీసులో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు మరియు పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ,ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత తండు లక్ష్మణ్ వహించారు. ముఖ్యఅతిథిగా గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసు మేనేజరు సంజయ్ విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే బాలల హక్కులు కాపాడు వచ్చును అన్నారు. మా సంస్థ 74 దేశాల్లో బాలల హక్కుల పై మహిళల హక్కులపై పనిచేస్తుందన్నారు.పెదకూరపాడు తహసిల్దారూ ధనలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రభుత్వం ,స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. మండల పరిషత్ అధికారి సాయి లీల మాట్లాడుతూ పిల్లలు ఇంటర్నెట్ దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు.ఐక్యరాజ్యసమితి పిల్లలకు కొన్ని ప్రత్యేకమైన హక్కులు కల్పించిందన్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో పిల్లలు ముఖ్యంగా నాలుగు విధాల




సమస్యలకు గురవుతున్నారు. బాల్య వివాహాలు , బాలల వేధింపులు, బాల కార్మికులు ,బాలల అక్రమ రవాణా మొదలగు వాటితో ఇబ్బంది పడుతున్నారు.జిఓ ఎంఎస్ 31 ప్రకారం గ్రామస్థాయిలో బాలల కోసం ఒక పరిరక్షణ కమిటీ వేయాలి అందులో గ్రామ ప్రెసిడెంట్ చైర్మన్ గా మహిళా పోలీస్ కన్వీనర్ గా బాలలపై పనిచేసే ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ తో పాటు ఒక స్వచ్ఛంద ఒక బాలిక, ఒక బాలురు కమిటీ లో ఉండాలన్నారు.అప్పుడే గ్రామంలో పిల్లలు ఎంతమంది బడికి వెళ్తున్నారు.ఎంతమంది కిషోర్ బాలికలు ఉన్నారు.ఎక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయి అనే విషయాలు మనకు తెలుస్తాయి అన్నారు.ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఈ కమిటీ ద్వారా పరిష్కారం జరుగుతుందన్నారు. చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి గ్రామస్థాయిలో హై స్కూల్ స్థాయిలోఈ బాల్య వివాహాల పైన బాలల హక్కుల పై అవగాహన అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక గ్రామంలో సి ఎమ్ పి ఓ చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఉండాలన్నారు. అప్పుడే బాల్య వివాహాలను నిర్మూలించవచ్చు అన్నారు.సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ పై అవగాహన పిల్లలకు ఉండాలన్నారు.పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు.బాల హక్కుల సంబంధించిన ఆర్టికల్ 24 ప్రకారం పిల్లలకు ఆరోగ్య హక్కు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి నుండి దాసరి బెన్ని బాబు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వీఆర్వోలు,వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, సమస్త సిబ్బంది సిస్టర్ స్మిత, దిలీప్ ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు

**– అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట: మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సత్యసాయి బాబా ఆదర్శాలను అనుసరించి సేవా భావాన్ని ప్రజల్లోకి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సత్యసాయి భక్తులు, శ్రీ సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో 150 మందికి పైగా ఉచిత భోజనం అందజేశారు. భక్తులు, స్వయంసేవకులు, స్థానిక పౌరులు భారీ సంఖ్యలో పాల్గొని, సత్యసాయి బాబా జీవిత చరిత్ర, ఆయన సేవా ఆదర్శాల గురించి చర్చించుకున్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు మనకు ఒక వరం అని ఆయన బోధనల్లో అన్నదానం ప్రధానమైనదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంచుతాయి. పేదలకు, అవసరమైనవారికి భోజనం అందించడం ద్వారా మనమూ ఆయన మార్గంలో నడవాలని అన్నారు. ఆయన అన్నదానం కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, దీనిని రోజువారీ ప్రవాసంగా మార్చాలని సూచించారు. ఉమ్మడి టిడిపి కార్యకర్తలు, భక్త సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవం

**– కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాన్ని ప్రభుత్వ వేడుకగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాబా జయంతిని రాష్ట్ర స్థాయి పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఆదివారం ఉదయం 11 గంటలకు వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వేడుకలను మండల, గ్రామస్థాయిలో సంబంధిత ప్రత్యేక అధికారులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నేడు దాచేపల్లికి సినీ నటుడు అలీ రాక



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ తెలుగు సినీ నటుడు అలీ ఆదివారం పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణానికి రానున్నారు. అల్ నూర్ ఫౌండేషన్ ఛారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లైబ్రరీ సెంటర్ లో జరగనున్న ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి అలీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు నిర్వాహక కమిటీ శనివారం తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మండలం లోని రాష్ట్ర సరిహద్దు పొందుగల స్వాగతం పలికి అక్కడ నుండి దాచేపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# రైతులు క్లస్టర్ విధానం అవలంబించాలి

**– సంక్షేమ హాస్టళ్లకు కంప్యూటర్లు, దుప్పట్లు పంపిణీ**
**– పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**




**నరసరావు పేట: మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలోనీ రైతులు ప్రాంతాలను బట్టి క్లస్టర్ విధానంలో పంటలు సాగు చేయడం ద్వారా రైతులు మంచి లాభాలు అర్జించవచ్చని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. నరసరావుపేట స్థానిక కలెక్టరేట్ లో శనివారం ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్పీవో రైతులకు మునగ విత్తనాలు, సంక్షేమ హాస్టళ్లకు కంప్యూటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల ఎఫ్పీవో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వరకూ అన్నీ ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండటం వల్ల రైతులకు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుందన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే దీర్ఘకాలంలో మెరుగైన లాభాలు దక్కుతయన్నారు. ఎఫ్ పీవో రైతులకు మునగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు భూమి, సబ్సిడీలో రుణాలు అందిస్తామన్నారు. విత్తనాల పంపిణీతో సరిపెట్టకుండా పది కాలాల పాటూ రైతులకు ఆదాయాన్నిచ్చే వనరుగా మునగ సాగును అభివృద్ధి చేసేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం సీఎస్సార్ నిధులతో ఇన్ఫోసిస్ అందజేసిన ద్వారా కంప్యూటర్లు, దుప్పట్లను సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ పరిష్కార వేదికకు అందిన 11 అర్జీలకు సత్వర పరిష్కారాలు చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, డీఆర్ డీవో పీడీ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.




# వీరుల మహోత్సవాల్లో నేతల ప్రత్యేక పూజలు

**– విగ్రహాలకు అంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు**

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకుని మూడవ రోజు ఉత్సవాలు భక్తి%–%శ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ యువనాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి దర్శన యాత్రలో పాల్గొన్నారు. వీర్ల అంకమ్మ తల్లి, చెన్నకేశవ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పల్నాటి యుగపురుషులు బ్రహ్మనాయుడు, కన్నమదాసుల విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పల్నాటి వీరుల పరాక్రమం, ధర్మ యుద్ధం, సామాజిక న్యాయం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహోత్సవాల వేడుకలు సందడి, భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి.

# 8 వేల మందికి అన్న ప్రసాద వితరణ





నరసరావుపేట: మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు సందర్భంగా శనివారం నరసరావుపేట పట్టణంలో కోటబజార్ దగ్గరలోని రంగా వారి వీధిలోని శ్రీ సత్య సాయి బాబా భజన మండలి వారిచే నరసరావుపేట బస్ స్టేషన్ సెంటర్, కోట సెంటర్ మహాలక్ష్మి చెట్టు వద్ద, పల్నాడు రోడ్డు కేబిఆర్ హాస్పిటల్ వద్ద శ్రీ సత్య సాయి బాబా వారి శతాబ్ది జన్మదినోత్సవాల సందర్భంగా సుమారుగా 8,000 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగసరపు సుబ్బరాయ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుప్త మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ ప్రతి ఒక్కరూ ప్రేమతో జీవించండి లేనివారికి ఎల్లప్పుడూ సాయం చేయమని శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా తెలిపరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, సేవకులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, వనమా శివ, తాళ్లూరి సత్యనారాయణ, చేగు వెంకటేశ్వరరావు, మేళ్లచెరువు వీరాంజనేయులు, జల్లి శ్రీనివాసరావు అనేకమంది సాయి భక్తులు, సేవకులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా జన్మదినం వేడుకలలో ఎంపి లావు కృష్ణరాయలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని జానపాడు రోడ్డు లో గల భగవాన్ శ్రీ సత్యసాయి మందిరము నందు బాబా 100 వ జన్మదినం వేడుకలు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం జరిగిన కార్యక్రమాలలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు శాలువాతో ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఆలయ కమిటీ, వేద పండితుల వేదమంత్రచ్చోరణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీ సాయిబాబా మందిరంలో బాబా ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులచే వేదాశీర్వాచనం అందుకున్నారు. పూజా కార్యక్రమాల్లోపాల్గొని బాబా వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, డాక్టర్ ఉన్నం నాగమల్లేశ్వరరావు,అత్తోట నరసింహారావు, వైస్ చైర్మన్ వున్నం భారతి ఆంజనేయులు , జూలకంటి సుబ్రహ్మణ్యం, సత్య సాయి బాబా భక్తులు, తెలుగుదేశం నాయకులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



# అసైన్మెంట్ చట్టసవరన ను రద్దు చేయాలంటూ ఈనెల 27వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దళితులకు పేదలకు అసైన్ చేసినటువంటి భూములను, పెద్దలకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వము 90/77 అసైన్మెంట్ ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 27వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరిలోని రాష్ట్ర భూ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 27న ధర్నా జరుగుతుందని, దీనిలో పేదలు, దళితులు బలహీనవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. శనివారం దుగ్గిరాల లోని షాదీ ఖానాలో జరిగిన వ్యవసాయ కౌర్మిక సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 58 లక్షల ఎకరాలు పేదలకు అసైన్ చేసినట్లుగా ఆంధ్రప్రదేశ్లో 38 లక్షల ఎకరాలను 26 లక్షల కుటుంబాలకు అసైన్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం 90 / 77 అసైన్మెంట్ చట్టం వల్ల పేదలకు ఇచ్చిన భూమిని అమ్మడం గాని కొనడం గాని జరగకూడదని ఉన్నప్పటికీ, ఈ చట్టాన్ని సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని విమర్శించారు. దీనివల్ల పేదల భూములను కార్పోరేట్లకు పెత్తందారు ఓలకు మాత్రమే చేసిన సవరణ ఉపయోగపడుతుందని తెలిపారు.



లంక భూముల్లో సాగు చేస్తున్న భూములకు పట్టాలు లేవని, ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదలు వల్ల పంటకు నష్టం జరిగితే ప్రభుత్వం అందించే సహాయం అందడం లేదని ప్రభుత్వం స్పందించి పేదలు సాగు చేసుకున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న తేదీన రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసైన్మెంట్ చట్టం సవరణ ను రద్దు చేయాలని పేదలకు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ 27న జరిగే ధర్నాలో. పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి. బాలరాజు, నాయకులు ఎన్.సుబ్బారావు, వై.కోటేశ్వరరావు, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో రైతు సంఘం మండల మూడవ మహాసభ





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని స్థానిక జండా చెట్టు వద్ద. గల ముర్తుజా నగరంలోని షాదీ ఖానా లోదుగ్గిరాల రైతు సంఘం దుగ్గిరాల మండల మూడో మహాసభ శనివారం జరిగింది మహాసభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ తీసుకొచ్చిన మూడు చట్టాలను రద్దు చేయాలని 13 నెలల్లో రైతులు నిరాశన దీక్షలు చేశారని అన్నారు. ఆ సందర్భంగా పలువురు బలిదానం కావడంతో మూడుసార్లు వెనక్కి తీసుకున్నారని, తిరిగి మూడు చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారని, రైతులకు గిట్టుబాటు ధర, ప్రకటించడం లేదని, ట్రంప్ విధించిన తారీఫ్ లను మోడీ వ్యతిరేకించడం లేదని అన్నారు. రైతులంతా ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. దాన్యం మద్దతు ధరల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని అన్నారు. అసైన్డ్ భూముల కు, లంక భూముల సాగుకు పట్టాలు అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి.బాలరాజు, కౌ లు రైతు సంఘం. అధ్యక్షులు ఎం.నాగమల్లేశ్వరరావు, వై.స్టాలిన్, శేషగిరి, శ్రీరాములు పాల్గొన్నారు. సమావేశంలో 15 మందితో నూతన కమిటీ ఏర్పాటు కాగా అధ్యక్ష కార్యదర్శు లుగా ఎన్.యోగేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వర రావు, సహాయ కార్యదర్శిగా ఎన్.సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ఏడుకొండలు, శ్రీనివాసరా వు, సాంబశివ రావు లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వై బ్రహ్మేశ్వరరావు తెలిపారు.

# కియా, ఇన్ఫోసిస్ సంస్థలలో వివిఐటియు విద్యార్థులకు కొలువులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటికి చెందిన 131 మంది విద్యార్థులు ప్రముఖ బహుళజాతీయ సంస్థలు కియా మరియు ఇన్ఫోసిస్ లలో ఉద్యోగ నియామకాలు పొందారని వివిఐటియు ప్రొ-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ అకాడమీ (అపేట) ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన మహిళా ఉద్యోగ మేళాలో ఇన్ఫోసిస్ సంస్థకు 69 మంది విద్యార్థులు, నేషనల్ అప్రెంటిస్ ప్ ప్రమోషన్ స్కీమ్ ( న్యాప్స్ )ద్వారా కియా సంస్థకు 62 మంది విద్యార్థులు ఉద్యోగ నియామకాలకు ఎంపిక కాబడ్డారని వివరించారు. మెకానికల్, ఈసీఈ, ఈఈఈ ఇంజనీరింగ్ కోర్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 64 మంది కియా, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థలలో నియామకాలు సాధించడం సంతోషకరమని అన్నారు. ఇన్ఫోసిస్ నియామకాలు పొందిన విద్యార్థులు 3.6 లక్షల నుండి 9.5 లక్షల వార్షిక వేతనం, కియా నియామకాలు పొందిన విద్యార్థులకు శిక్షణా సమయంలో 2.5 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు పొందారని తెలిపారు. 2025–2026 విద్యా సంవత్సరంకు చెందిన ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆధునిక సాంకేతికతపై శిక్షణా, విశ్వవిద్యాలయంలో నిర్వహించు స్టార్టప్ వర్క్ షాప్, హ్యాకథాన్, మెంటర్ షిప్ లలో విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా నైపుణ్యాల పెంపకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ ప్రొ॥ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జునరెడ్డి. ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్ మరియు ప్లేస్మెంట్ బృందం అభినందించారు.

# లేబర్ కోడ్ నోటిఫై రద్దు చేయాలి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెదకాకాని శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాలు రాత్రులు మహిళలు పరిశ్రమలలో పనిచేయకూడదు అనే చట్టాలను సవరించి కార్మికులు 12 గంటలు పనిచేయాలని మహిళలు పురుషులతోపాటు రాత్రులు పరిశ్రమలలో పనిచేయచ్చని కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే లాగా కార్మికులకు పని భారం పెరగడంతో పాటు యజమానులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను మార్పుచేసి నాలుగు లేబరకోడులుగా కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని తక్షణమే ఈ నోటిఫై రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం మీద పని భారం రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చేశారని ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చా రని. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామ




ని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇచ్చారని. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు చాలానే అందిస్తున్నారు. అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ జైపాల్ వి ఆవాజ్ కే ఆనంద్ పి ఆదిలక్ష్మి ఎన్ కుమారి పి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రూరల్ పరిధిలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమత్తులు, లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగింపు పనుల కారణంగా రూరల్ పరిధిలోని ఆటోనగర్, కటివరం, సోమసుందరపాలెం, తేలప్రోలు, కంచర్లపాలెం మండలాల్లో ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో విద్యుత్ కొత ఉంటుందని ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తున్న భారత కార్మిక వర్గం

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకుడు లోకం భాస్కరరావు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను భారత కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందని గుంటూరు జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకుడు కామ్రేడ్ లోకం భాస్కరరావు విమర్శించారు. కోట్ల మంది కార్మికుల జీవితాన్ని చీకటమయం చేసే నాలుగు లేబర్. కోడ్ల అమలకు మోడీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఇది కార్మికులకు బ్లాక్ ఫ్రైడే గా మారిందని లోకం భాస్కరరావు అన్నారు. కార్పొరేట్ పారిశ్రామిక వర్గాలకు.గుడ్ ఫ్రైడే గా మారగా కార్మికులకు బ్లాక్ ఫ్రైడే గా మారిందని అన్నారు. కార్మికులకు ఎంతో మేలు చేసే చట్టంగా ప్రధాని మోడీ అభివర్ణించి 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావటాన్ని యావత్తు భారత కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందని, తక్షణమే దీనిపై భారత కార్మిక వర్గం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని లోకం భాస్కరరావు. కోరారు.

# ఈమని పంచాయతీని సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో కేజే నెప్రూ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈ మని గ్రామ పంచాయతీని శనివారం దుగ్గిరాల మండల డిప్యూటీ ఎంపీడీవో కేజె నెప్రూ సందర్శించారు. గ్రామంలోని సంవిత పనులను డిప్యూటీ ఎంపీడీవో మండల సర్వేయర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఇద్దరు గంజాయి విక్రయితలు అరెస్ట్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం జాన్ హాస్పర్ కాలనీ రోడ్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమీపంలో గంజాయి విక్రయానికి సిద్ధమవుతున్న ఇద్దరు వ్యక్తులను పెదకాకాని పోలీసులు దాడి చేసి మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు ఇంటూరి కిరణ్ ఏ గబ్బర్ సింగ్ (35), షేక్ సునీర్ బాష ఏ బాష (30) అనే ఇద్దరు వెనిగండ్ల గ్రామం పెద్దకాకాని గ్రామం కి చెందిన వ్యక్తులు ఏలూరు నుండి 2 కిలోల గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్స్గా తయారు చేసి గుంటూరు బస్టాండ్ వద్ద విక్రయించేందుకు సిద్ధమవుతున్న సమయంలో పట్టుబడ్డారు. సంఘటనా స్థలంలో ఉన్న కాలేజీ బ్యాగ్ నుండి మొత్తం 2 kg లో 200 గ్రా ముద్దాయిలు తాగినారు 1.8 కిలోల నికర గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన ఇద్దరు నిందితులపై ముందుగా కూడా దొంగతనం, గంజాయి కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పెదకాకాని పోలీసులు.

# చిరుమామిళ్ల మధుబాబుకు ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి శభాకాంక్షలు



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్గా చిరుమామిళ్ల మధుబాబు నియామకం అభినందనీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మిత్రుడు, శ్రేయోభిలాషి, సోదరసమానుడైన మధుబాబు ఈ పదవికి నియమితులవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్న ఆయన, “మీరు ఇటువంటి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రజల కోసం ఇంకా గొప్ప సేవలు అందించే అవకాశం దేవుడు మీకు కల్పించాలని ప్రార్థిస్తున్నాను” అని అభినందనలు తెలిపారు. పల్నాడు అర్బన్ అభివృద్ధికి తన అనుభవం, సేవా భావంతో మధుబాబు కొత్త ఉత్సాహం తీసుకువస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.

# ఆర్.వి.ఆర్. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కు డాక్టరేట్



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్.వి.ఆర్., జె.సి.ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎమ్.హిమజకు నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్ డాక్టరేట్ ప్రదానం చేసింది. అధ్యాపక వృత్తిలో 8 సంవత్సరాలు అనుభవం గడించిన ఎమ్.హిమజ "ఇన్వెస్టిగేషన్స్ ఆన్ డిజైన్ ఆఫ్ మైమో ఏంటెన్నాస్ అండ్ ఫిల్టెన్నాస్ ఫర్ వైర్ లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్స్" అనే అంశంపై నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.కిషోర్ కుమార్ మరియు డా.ఎస్.యువరాజ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను పి.హెచ్.డి., పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో పి.హెచ్.డి కలిగిన స్టాఫ్ మొత్తము 167 మంది వున్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఎమ్.హిమజ ను ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్, అకడమిక్స్ అండ్ ఆర్‌డి డా.కొమ్మినేని రవీంద్రబీ ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ టి. రంగబాబు తదితరులు అభినందించారు.

# మహిళపై హత్యాయత్నం

**తెనాలి మేజర్ న్యూస్ :** మహిళపై జరిగిన హత్యాయత్నం ఘటనపై పట్టణ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన స్థలాన్ని డీఎస్పీ బి జనార్దనరావు, వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు పరిశీలించారు. డీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక చినరావూరు రైస్ కాలనీకి చెందిన కందుకూరి ఉష కూరగాయల వ్యాపారం చేస్తుంది. భర్తతో విభేదించి ఒంటరిగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆమెకు హోటల్ కార్మికుడిగా పనిచేస్తున్న విజయ్ పరిచయం కావడంతో సహజీవనం చేస్తున్నారు. ఉష మరొకరితో మాట్లాడుతుందన్న అనుమానంతో శనివారం తెల్లవారుజామున ఆమెతో విజయ్ గొడవపడ్డాడు. కత్తితో విచక్షణా రహితంగా దాడి చేసి పరారయ్యాడు. గమనించిన స్థానికులు ఆమెను తెనాలి వైద్యశాలకు తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. అయితే గతంలో వీరు నందిగామలో ఉన్న సమయంలోనూ ఉషతో సన్నిహితంగా ఉంటున్నాడన్న కారణంగా అక్కడ కూడా ఓ వ్యక్తిని విజయ్ హత్య చేశాడని, ఆ కేసులోనూ నిందితుడుగా ఉన్నట్లు వెల్లడించారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళీకృష్ణ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** భార్యను హత్య చేసిన భర్తను అరెస్ట్ చేసినట్లు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రూరల్ సీఐ బ్రహ్మం, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తో కలసి కేసు వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురం కు చెందిన కిలిమి శివశంకర్ రెడ్డి విజయవాడ పెనమలూరు కు చెందిన శివ పార్వతి గత ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహమైన కొంతకాలానికి శివశంకర్ రెడ్డి విజయవాడకు కాపురం మార్చి స్వీట్ షాపులో స్వీట్లు తయారీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది కాలానికి భార్యా భర్తల మధ్య మనస్పర్ధలు చోటుచేసుకున్నాయి. దీనికి తోడు తన భార్య శివ పార్వతికి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు తెలుసుకుని భార్యను విడిచి తన స్వగ్రామం పిఠాపురం వెళ్లిపోయాడు. భర్త శంకర్ రెడ్డి వెళ్లిన కొన్ని రోజులకు భార్య శివ పార్వతి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పుచ్చలపల్లి సుందరయ్య రోడ్డులోని ఓ అపార్ట్ మెంట్ లో చినకాకానికి చెందిన మహేష్ అనే యువకునితో కలిసి సహజీవనం చేస్తోంది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న భర్త శంకర్ రెడ్డి గత నాలుగు రోజుల క్రితం యర్రబాలెం చేరుకుని భార్య శివ పార్వతిని గొంతు నులిమి హత్య చేసి పరారయ్యాడు. మృతురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ బ్రహ్మం పర్యవేక్షణలో రూరల్ ఎస్సై వెంకట్ దర్యాప్తు చేపట్టి శనివారం నిందితుడు శంకర్ రెడ్డి ని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

# ఆన్లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

## - ఐదుగురు నిందితుల అరెస్ట్

- రూ.6.30లక్షల నగదు, ఐదు ల్యాప్ టాప్ లు, 32 సెల్ సెల్ ఫోన్ లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** హుబ్లీబుక్ డాట్ కామ్ పేరుతో ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను మంగళగిరి రూరల్ పోలీసులు శనివారం ఆరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 6.30 లక్షల నగదు, ఐదు ల్యాప్ టాప్ లు, 32 సెల్ ఫోన్లు, 22 బ్యాంక్ ఖాతాలు, 11 చెక్ బుక్ లు, 30 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీ కృష్ణ వివరాలను వెల్లడించారు. మచిలీపట్నంకు చెందిన మను అలియాస్ మనోహర్ కు ఆన్ లైన్ గేమ్స్ ఆడే అలవాటు ఉంది. వాటిలో అవిటర్ డాట్ కామ్ ఆడుతుండగా అతని టెలిగ్రామ్ కు అన్ నౌన్ నెంబర్ నుంచి లింక్ వచ్చింది. అన్ నౌన్ నెంబరు కు మనోహర్ ఫోన్ చేయగా తెలంగాణాకు చెందిన వ్యక్తి ఆన్లైన్ గేమ్స్ లింక్ పంపుతానని, నీవు దానిని క్లిక్ చేసి ఆడితే ఎక్కువ డబ్బులు వస్తాయని, నెలకు నెలకు రూ.40వేల జీతం తో పాటు ఐదు శాతం కమీషన్ ఇస్తామని నమ్మబలికాడు. కొన్ని బ్యాంకు ఖాతాలు, ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించాడు. దీంతో మనోహర్ నిజమేనని నమ్మి ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్లు కొనుగోలు చేయడంతో పాటు గుర్తుతెలియని వ్యక్తులకు డబ్బులు ఇచ్చి వాళ్ల ఆధార్ కార్డులు తీసుకుని వాటిపై సిమ్ కార్డులు సైతం తీసుకున్నాడు. వివిధ బ్యాంకుల్లో 30 ఖాతాలను ఓపెన్ చేసి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చిన కాకాని ఎన్నారై వైద్యశాల వెనుక అపార్ట్ మెంట్ అద్దెకు తీసుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన మాదాసు సూర్యప్రకాష్, నల్లగొండ జిల్లా భోనగిరి మండలం జమ్మాపురం గ్రామానికి చెందిన సురారపు ప్రవీణ్, మచిలీపట్నం కు చెందిన కొక్కిలిగడ్డ ఏసన్న, పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం కొత్తపేట కు చెందిన ఇందుకూరి బాలకృష్ణ లకు వెడ్డింగ్ ఆడితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశ చూపించాడు. వారిలో మనోహర్ కు వచ్చిన లింక్ క్లిక్ చేస్తే హుబ్లీ బుక్ డాట్ కామ్ సైట్ ఓపెన్ అయింది. బ్యాంకు ఖాతాల యొక్క క్యూఆర్ స్కానర్లు అప్లోడ్ చేయగా నగదు జమ అవుతుండేవి. వాస్తవానికి ఆన్లైన్ గేమ్స్ ఆడేటప్పుడు కస్టమర్లను మోసం చేస్తున్నామని నిందితులకు తెలిసినా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో అక్రమంగా అక్రమంగా ఆన్ లైన్ బెట్టింగ్ కొనసాగిస్తోన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17వ తేదిన మంగళగిరి రూరల్ పోలీసులు ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న అపార్ట్మెంట్ పై ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడిన ఏసన్నను అదుపులోకి తీసుకోగా మిగిలిన ముగ్గురు నిందితులు పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం మిగిలిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. విలేకరుల సమావేశంలో మంగళగిరి రూరల్ సిఐ ఏవి బ్రహ్మం, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు కె అంకమ్మరావు, డి శ్యామ్, బొర్రా రామలింగేశ్వరరావు, చలమయ్య, జి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే పునరంకితమైన వ్యక్తి డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు



- డాక్టర్ ఎమ్మెస్సెస్ ఉన్నత ఆశయాలు, లక్ష్యాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి
- టీడీపీ కార్యాలయంలో ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 24వ వర్ధంతి సభ
- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు, అభిమానులు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు నిస్వార్థ సేవలందించడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు నేతలు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 24వ వర్ధంతి కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి అధ్యక్షత వహించారు. మొదట టీడీపీతో పాటు అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బస్టాండు సెంటరులో ఉన్న డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించారు. డాక్టర్ కోటేశ్వరరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన మంగళగిరి నియోజకవర్గంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు ఉన్నత ఆశయాలు, లక్ష్యాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధిక మందికి ఇళ్ల స్థలాలు, వృత్తిపరమైన రుణాలు అందించిన ఘనత ఎమ్మెస్సెస్ దే అని అన్నారు. అనేక మందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దారన్నారు. పేదలకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఆశించిన కోటేశ్వరరావు 1104 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకే రోజున రాష్ట్రమంతటా ఏర్పాటుచేసి ప్రపంచంలోనే ఒక చరిత్రను సృష్టించినట్లు తెలిపారు. ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా విజయవాడలో ఎన్టీఆర్ మెడికల్ యూనివర్శిటీని నెలకొల్పి రికార్డు సృష్టించినట్లు పేర్కొన్నారు. చనిపోయి 24 సంవత్సరాలైన అందరి హృదయాలలో చిరస్మరణీయుడిగా, చిరంజీవిగా ఉన్న వ్యక్తి ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అన్నారు. చేనేతలకు ఉచిత వైద్యం చేసిన ఆదర్శవంతమైన, సేవాదృక్పదం గల నాయకుడని, మంగళగిరికి మంచినీరు అందించుటలో కాని, ఘాట్ రోడ్డు నిర్మించుటలో కాని, ఎత్తిపోతల పథకాలను నిర్మించడంలో ఆయన చేసిన సేవలను మరువలేమన్నారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నీరుకొండలో జన్మించిన కోటేశ్వరరావు ప్రముఖ వైద్యుడిగా పేద బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్యం సేసే డాక్టర్ గా మచి పేరు పొందారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులుగా, ఉడా చైర్మన్ గా, వైద్య శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులు మాదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయం అంటే ప్రజాసేవ అని చేసి చూపించిన వ్యక్తి ఎమ్మెస్సెస్ కోటేశ్వరావు అని అన్నారు. అన్న ఎన్టీఆర్ తో ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావుకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. 24 సంవత్సరాల తర్వాత కూడా ఇలాంటి గొప్ప వర్ధంతి సభ ఏర్పాటు చేసి స్మరించుకుంతున్నామంటే, అది ఎమ్మెస్సెస్ గొప్పతనం అన్నారు. ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావుకు అన్ని పార్టీల కు ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, సీపీఐ, సీపీఎం, టీడీపీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళ విభాగం, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కోటేశ్వరరావుతో సిపిఐ పార్టీకి చాలా దగ్గర అనుబంధం ఉందన్నారు. ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు వ్యక్తి కాదు గొప్ప శక్తి అని వ్యాఖ్యనించారు. సమాజంలో ఉన్న జబ్బులు నయం చేయాలంటే రాజకీయం కావాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి కోటేశ్వరరావు అన్నారు. ఎప్పుడు వెనకడుగు వేయని తత్వం అలాగే పేదలకు సహాయ సహకారాలతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి ఎమ్మెస్సెస్ కోటేశ్వరావు అని పేర్కొన్నారు.

ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావుతో తన తండ్రికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కోటేశ్వరరావు ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని కొనియాడారు. ఎల్లప్పుడు రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి చేశారన్నారు. ఎంతో నిబద్ధతతో నియోజకవర్గ ప్రజల కోసం పరితపించిన వ్యక్తి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ఉచిత వైద్యం అందిస్తే బాగుంటుందని ఆరోగ్య శాఖ మంత్రిగా అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకువచ్చినట్లు చెప్పారు. భారీ మేజార్టీతో గెలిచిన మంత్రి నారా లోకేష్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.



# అన్యాయంపై పోరాటమే పల్నాటి యుద్ధం..! అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..! ఫ్యాక్షన్ జిల్లా కాదు.. సాంస్కృతిక జిల్లా..!

– మీడియా సమావేశంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటి

**మాచర్ల (కారంపూడి) మేజర్ న్యూస్ :** 11 శతాబ్ధంలోనే ఆనాటి అన్యాయాలపై పోరాటం చేసి, యుద్దానికి దారి తీసిన ఘన కీర్తి మన పల్నాడుదని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పునర్ఘాటించారు. శనివారం కారంపూడి వీరుల మహెూత్సవాలను పురష్కరించుకుని నాలుగొవ రోజు శనివారం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్న ఆయన స్థానిక ఆర్ అండ్ బీ అతిధి గృహంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర పలనాటిదని, అసాంతం సమానత్వాన్ని చాటుతుందన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో ఘర్షణ వాతావరణం నుంచి నేడు ఘనంగా అభివృద్ధి వైపు జిల్లా పయనిస్తోందని చెప్పారు. పర్యావరణ అనుమతులు రాగానే వరికిపూడిశెల పనులు ప్రారంభమవుతాయని.., రేపోమాపో అన్నీ అనుమతులు వస్తాయని వెల్లడించారు. జల్ మిషన్ నిధులతో రూ. 1200 కోట్లతో నిర్మించే వాటర్ గ్రిడ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రహదారుల అనుసంధానం, నూతన పరిశ్రమల స్థాపనతో జిల్లా శరవేగంగా ప్రగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





**అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..!**

వైసిపి అసాంఘిక శక్తులే పల్నాడు జిల్లా అభివృద్ధికి అవరోధాలుగా మారారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అలజడులు సృష్టించి.., ప్రజలను భయభ్రాంతులు గురి చేసే విధంగా జగన్ రెడ్డి పావులు కదుపుతున్నాయని వాపోయ్యారు. ప్రాచీన సంస్కృతిని తెలిపే వీరోత్సవాలు ఘనంగా జరిపించిన ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. రాయలసీమ ఫ్యాక్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కంట్రోల్ చేస్తుంటే.., మాచర్లలో బ్రహ్మారెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను సమిసిపోయేలా కృషి చేస్తున్నారని చెప్పారు.

**ఫ్యాక్షన్ జిల్లా కాదు.. సాంస్కృతిక ఖిల్లా – ఎమ్మెల్యే జూలకంటి**

పల్నాడు జిల్లా అంటే ప్యాక్షన్ జిల్లా కాదని సాంస్కృతిక జిల్లా అని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రాచీన వైభవం పునర్నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని వివరించారు. వీర్ల దేవాలయం, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని వెల్లడించారు. నియోజకవర్గం జల్ జీవన్ మిషన్, వరికపూడిశెలకు అనుమతులు, నిధులు, సాగర్ పర్యాటక అభివృద్ధికి, అమృత స్కీం కింద నిధులు కేటాయింపులో కృషిచేసిన ఎంపీ లావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# చీరాలలో భువన్స్ మిలిటరీ రెస్టారెంట్ ను ప్రారంభించిన – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని శనివారం భువన్స్ మిలిటరీ రెస్టారెంట్ గ్రాండ్ ఇనాగురేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించారు. చీరాల లోని చర్చి రోడ్డు, మసీదు సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ మిలిటరీ థీమ్ రెస్టారెంట్ స్థానికుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. మిలిటరీ స్టైల్ డెకరేషన్, ఆంధ్రా ఫ్యూజన్ కుఇజిన్, ఫ్యామిలీ ఫ్రెండ్లీ అంబయన్స్ తో ఆకట్టుకునేలా రూపకల్పన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య మరో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యాపారవేత్తలు, టీడీపీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ చీరాల వంటి చారిత్రక పట్టణంలో ఇలాంటి మిలిటరీ థీమ్ రెస్టారెంట్ ఏర్పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇస్తుంది. మా ప్రభుత్వం స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని అన్నారు.

# అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేసిన దంపతులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు శివాలయంలో అయ్యప్ప స్వామి మాల ధరించిన వారికి శనివారం సద్ది ఏర్పాటు చేశారు. వారి కుమారుడు రాజేంద్ర అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేసి తాంబూలాలు అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు కోటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులను దుశ్యాలువతో జ్ఞాపికలతో సన్మానించారు.

# గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా॥ చదలవాడ అరవిందబాబు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ( జి సి యు బి) చీరాలలో తన నూతన బ్రాంచ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ బ్రాంచ్ ప్రారంభం ద్వారా ప్రాంతీయ ప్రజలకు ఆధునిక బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, యం యస్ యం ఇ, వ్యవసాయ రైతులకు సహాయక పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. జి సి యు బి కు గుంటూరు జిల్లాలో 14 బ్రాంచులు ఉన్నాయి. డాక్టర్ అరవింద్ బాబు మాట్లాడుతూ కో–ఆపరేటివ్ బ్యాంకులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిర త్వానికి ముఖ్య ఆధారాలు. ఈ నూతన బ్రాంచ్ చీరాల ప్రజల ఆర్థిక అవకాశా లను మరింత విస్తరించుతుంది. ప్రభుత్వ పథకాలు, స్థానిక వ్యాపారులకు మద్దతుగా ఈ బ్యాంకు పాత్ర ప్రధానమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలిసారిగా ఎమ్మెల్యే ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తొలిసారిగా పెదకూరపాడు నియోజకవర్గంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకొని ఆసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసి ఆగ్రామాల అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తారు. తెలుగుదేశం పార్టీ నాడు ప్రజల వద్దకు పాలనతో ప్రజలతో మమేకమై ముందుకు వెళ్లిన విధంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తనదైన శైలిలో రోజుకు ఒక గ్రామం పర్యటిస్తూ ఆ గ్రామాల్లో గ్రామస్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అదే గ్రామంలో అల్పాహారం,ప్రజల మధ్య భోజనం చేస్తారు. ఈనెల 23వ తేదీ పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామం నుండి ప్రజల వద్దకు ప్రవీణ్ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై. పివిఎన్ మాధవ్ నాయకత్వంలో పత్రా రామయ్య అతని మిత్ర బృందం భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలవాలని, బిజెపిలో చేరుతున్నట్టు రామయ్య తెలిపారు. బిజెపిలో పనిచేయాలని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టిన బీజేపీ కి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, సమక్షంలో రామయ్య బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు

# బీజేపీ లోకి చేరిన సంజీవయ్య నగర్ వాసులు

తిరుపతిరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దళిత వర్గాలకు ముఖ్యంగా మాదిగలకు పెద్దపీట వేస్తుందని మీరందరూ భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున చేరి రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తిరుపతిరావు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో సంజీవయ్య నగర్ మాదిగలకు ఒక అడ్డగా ఉందని, ఇక్కడ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురువేయడానికి ముందుకు వచ్చిన మాదిగలను స్వాగతిస్తున్నట్టు దర్శనపు శ్రీనివాస్ తెలిపారు. నా జాతి ప్రజలందరూ భారతీయ జనతా పార్టీలో చేరి మన ఐక్యతను చాటుకోవాలని, తెలంగాణలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు ఏర్పాటు చేసిన సభకు స్వయంగా భారత ప్రధాని విచ్చేసి మాదిగలకు మద్దతుగా నిలబడటం నిజంగా హర్షించదగ్గ విషయమని శ్రీనివాస్ తెలిపారు. బీజేపీ లోకి జాయిన్ అయిన వారిలో కుమార్ గౌడ్, అబ్రహం, గని, మండల అధ్యక్షులు పురుషోత్తం, దుర్గాప్రసాద్, రాజశేఖర్, రాజేష్ నాయుడు, రామయ్య మిత్రులకు అండగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గాలి బాబు, రాజు, పత్ర జ్యోతి, గోపి, చర్మకారుల సంఘం అధ్యక్షులు శివయ్య తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్నలో విత్తనశుద్ధితో కత్తెర పురుగు పరార్



**ముప్పాళ్ళ మెజర్ న్యూస్ :** రైతులు నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలం బాపట్లు వ్యవసాదు. కళాశాల విద్యార్థినిలు ఎన్. సబిత, జి. జ్యోస్న, ఎస్.కె. జకీరా, ఎమ్. లీలానిఖిత, బి. హేమశ్రీ, కె. పూర్ణమ లు సూచించారు. శనివారం మండలంలోని ముప్పాళ్ళ నాన్న పాడు గ్రామాలలో రైతులకు వారు శనివారం మండలంలోని ముప్పాళ్ళ నాన్న పాడు గ్రామాలలో రైతులకు వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామీణ అవగాహన కుషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఫోర్టేన్జ డువో తో విత్తన శుద్ధి చేశారు. 1 kg విత్తనానికి–6 ఎం ఎల. చొప్పన విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే దీని వల్ల 30 రోజుల వరకు కత్తెరపురుగు, పొగాకులద్దిపురుగును నివారించవచ్చు. దీని వల్ల 30 రోజుల వరకు ఎటువంటి పిచికారి చేయనవసరం లేదు. కార్బోఫ్యూరాన్ –36 గుళికలు ఎకరానికి 3 kg మొవ్వలో వేసుకుంటే 60 రోజుల వరకు పురుగును నివారించవచ్చు. ఈ కార్యక్రమంతో డా.ఎమ్. నగేశ్ ఆద్వర్యంలో జరిగినది. రైతులు వి.కోటుయ్య స్వామి తదితరులున్నారు.

# జ్వరాలపై నిరంతరం సర్వే



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** జ్వరాలపై నిరంతరం సర్వే కొనసా గాలని వైద్య శాఖ అధికారులు ఆదేశాలు అనుసారం ఈరోజు సర్వే లో భాగంగా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామం లో వైద్య శిబిరం నిర్వహించడం అయినది. ఒక గ్రామంలో జ్వరం కేసు నమోదు అయితే ఆ ప్రాంతం లో ప్రతి ఒక్కరిని పరీక్షించాలని ఉన్నతాధికారుల ఆదేశాల తో గ్రామంలోని 45 మంది రోగులకు పరీక్షలు జరపటం జరిగింది. రెండు సాధారణ జ్వరం బాధి తులకు, 10 మంది జలుబు దగ్గుతో ఉన్న పేషెంట్లకు మందులు అందించడం అయినది. ఈ కరిక్రమనందు MPHA M sk జానీమీరా, MPHSMభూషణం, MLHP శ్రీలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలుపలుగొనడమైనది.

# కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో వాలీ బాల్ పోటీలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆచార్య నాగర్జున యూనివర్శిటీ అంతర కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు మరియు యూనివర్శిటీ సెలెక్షన్స్ ఈ నెల 25, 26, 27 తేదీలలో నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడు తూ ఈ వాలీబాల్ పోటీల ప్రారంభకులు చిలకలూరి పేట నియోజక వర్గ శాసన సబ్యులు పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట నియోజక వర్గ శాసన సబ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎ యన్ యూ రెక్టార్ ప్రొ. రామినేని శివరామ ప్రసాద్ పోటీలు ప్రారంభిస్థారని తెలిపారు. అనంతరం వాలిబాల్ పోటీలు నిర్వహించబడతాయని టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు తెలియజేసారు. ఈ టోర్నమెంట్ కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రింద ఉన్న అన్ని అనుబంధ కళాశాలలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.